# అనంతపురం/శ్రీ సత్యసాయి

తెలుగు జాతీయ దినపత్రిక

వార్త

శుక్రవారం 10 జనవరి 2025 పేజీలు : 04


# రాప్తాడు నియోజకవర్గంలో రోడ్డు సమస్యల్ని లేకుండా చేస్తాం

**- ఇప్పటికే అన్ని మండలాల్లో పనులు చురుగ్గా సాగుతున్నాయి - రోడ్ల నిర్మాణ పనుల పరిశీలన సందర్భంగా ఎమ్మెల్యే పరిటాల సునీత, పరిటాల శ్రీరామ్ - పేరూరు చెరువుపై మహనీయుల విగ్రహాలను ఏర్పాటు చేస్తాం**





రోడ్డును పరిశీలిస్తున్న ఎమ్మెల్యే పరిటాల సునీత, నాయకులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే పరిటాల సునీత, శ్రీరామ్‌లు

**రామగిరి, జనవరి 9 ప్రభాతవార్త**

రాప్తాడు నియోజకవర్గంలో రోడ్ల సమస్యలు లేకుండా చేస్తామని ఎమ్మెల్యే పరిటాల సునీత అన్నారు. రామగిరి మండలం, నసనకోట పంచాయితీ, ముత్యాలంపల్లి గ్రామం నుంచి వెంకటాపురం వరకు జరుగుతున్న పనుల్ని పరిటాల శ్రీరామ్‌తో కలిసి ఆమె పరిశీలించారు. సుమారు నాలుగున్నర కిలోమీటర్ల మేర ఉన్న ఈ మార్గంలో 75 లక్షల వ్యయంతో బిటి రోడ్డు పనుల్ని చేపట్టారు. ఇప్పటికే పనులు దాదాపుగా పూర్తైన నేపథ్యంలో రోడ్డు నాణ్యతను వారు పరిశీలించారు. అలాగే ము త్యాలంపల్లి గ్రామంలో కీ.శే.పరిటాల రవీంద్ర నిర్మించిన కమ్యునిటీ భవనానికి మరమ్మత్తులు చేయించాలని గ్రామస్తులు కోరగా పరిశీలించి మరమ్మత్తులు చేయిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ధర్మవరం టిడిపి ఇన్‌చార్జ్ పరిటాల శ్రీరామ్‌తోపాటు స్థానిక టిడిపి నాయకులు, అధికారులు, కాంట్రాక్టర్లు పాల్గొన్నారు. పనుల నాణ్యతలో రాజీ పడవద్దన్నారు. ఎగువపల్లి నుంచి పి.ఆర్.కొట్టాల వరకు ఉన్నరోడ్డు మరమ్మత్తులకు గురైన నేపథ్యంలో దాదాపు 2.70 కోట్లతో త్వరలోనే నిర్మాణ పనులు చేపడుతున్నట్టు పరిటాల శ్రీరామ్, ఎమ్మెల్యే పరిటాల సునీత తెలిపారు. మరోవైపు పేరూరు ప్రాజెక్టు దిగువ భాగంలో ఉన్న చెరువును వారిరువురు స్థానిక నాయకులతో కలసి పరిశీలించారు. ఇక్కడ టా ్యంక్ బండ్ తరహాలో అభివృద్ధి చేయాలని గ్రామస్తులు విజ్ఞప్తి చేశ్వారు. బోయలు, కురుబలు, ముస్లింలు, బలిజలు తమ ఆరాధ్యంగా ఉన్న వాల్మీకి, కనకదాసు, టిప్పు సుల్తాన్, శ్రీకృష్ణదేవరాయలు, అంబేద్కర్ విగ్రహాల్ని ఏర్పాటు చేయాలని పరిటాల శ్రీరామ్‌ని, ఎమ్మెల్యే పరిటాల సునీతను కోరారు. అలాగే పార్క్ తరహాలో అభివృద్ధి చేస్తే చిన్నపాటి పర్యటక కేంద్రంగా ఉంటుందన్నారు. దీనిపై పరిటాల శ్రీరామ్, ఎమ్మెల్యేసునీత సానుకూలంగా స ్పందించారు. త్వరలోనే ఇందుకు సంబంధించిన ప్రతిపాదనలు, అంచనాలు సిద్ధం చేయాలని ఆదేశించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. గత ఐదేళ్లుగా గ్రామాల్లో రోడ్ల సమస్యతో ప్రజలు ఇబ్బందులు పడ్డారన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చాక, అన్ని ప్రాంతాల్లో రోడ్లకు మోక్షం వచ్చిందన్నారు. ఇప్పటికే రాప్తాడు నియోజకవర్గంలోని ఆరు మండలాల్లో పనులు చురుగ్గా సాగుతున్నాయన్నారు. ఇంకా చాలా ప్రాంతాల్లో రోడ్లు వేయాల్సి ఉందని, ప్రాధాన్యతగా వారీగా పనులు చేపడుతామని ఎమ్మెల్యే సునీత తెలిపారు.

# సభ్యత్వాల నమోదుకు కొనసాగుతున్న విరాళాలు

**- తాజాగా 26వ డివిజన్ నంబూరి రంగనాయకులు 50వేల విరాళం - నంబూరిని అభినందించిన ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ - మరికొన్ని రోజుల్లో సభ్యత్వ నమోదు ముగుస్తుందన్న ఎమ్మెల్యే దగ్గుపాటి**



సభ్యత్వానికి విరాళం అందజేస్తున్న దృశ్యం

**అనంతపురం అర్బన్, జనవరి 9 ప్రభాతవార్త**

అనంతపురం అర్బన్ నియోజకవర్గంలో సభ్యత్వాల నమోదు కోసం విరాళాలు కొనసాగుతున్నాయి. తాజాగా 26వ డివిజన్‌కుచెందిన టిడిపి నాయకుడు నంబూరి రంగనాయకులు 50వేల రూపాయల విరాళం అందజేశారు. అర్బన్ నియోజకవర్గంలో ఎమ్మెల్యే దగ్గుపాటికి ఈ విరాళం అందించారు. ఎమ్మెల్యే దగ్గుపాటి నంబూరి రంగనాయకుల్ని అభినందించారు. తమ డివిజన్‌లో తెలుగుదేశం పార్టీ సానుభూతి పరులుగా ఉన్న పేదల సభ్యత్వ నమోదుకు ఈ డబ్బు వినియోగించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. సభ్యత్వ నమోదు మరికొన్ని రోజుల్లో ముగుస్తుందన్నారు. ఇప్పటికే అన్ని డివిజన్లలో సభ్యత్వాల నమోదు చాలా బాగా జరిగిందని, ఇంకా కొన్ని చోట్ల తక్కువగా ఉందన్నారు. పార్టీ అధిష్టానం మనపై ఎంతో నమ్మకం ఈ బాధ్యత అప్పజెప్పారని, ఇలాంటి సమయంలో మనకున్న తక్కువ సమయాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. మన లక్ష్యానికి అనుగుణంగా ఈ కొంత సమయంలో మరింత చురుగ్గా సభ్యత్వాల నమోదు చేయించాలని ఎమ్మెల్యే దగ్గుపాటి అన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యదర్శిలు బుగ్గయ్య చౌదరి, గడ్డం సుబ్రహ్మణ్యం, టిడిపి నాయకులు మనోహర్ నాయుడు, కృష్ణప్ప, బోయ ఆది, ఆదిశేషు, దాడి శ్రీనివాసచౌదరి, నరేంద్ర చౌదరి, మహిళ నాయకురాలు చరిత తదితరులు పాల్గొన్నారు.

# పట్టు పరిశ్రమశాఖ ఉద్యోగిపై వ్యవసాయశాఖ పెత్తనమేంటీ..!!

- వ్యవసాయశాఖ అధికారిపై శాఖాపర వేధింపుల ఆరోపణ
- క్షేత్రస్థాయి విచారణ చేపట్టిన ఉన్నతాధికారులు
- విధి నిర్వహణలో ఏకపక్ష మాటలతో వేధించారు..విలేజ్ సెరికల్చర్ అసిస్టెంట్
- డిప్యూటేషన్‌పై వెళ్లిన ఉద్యోగిని స్టాక్ వివరాలు అడిగితే నిందలు వేస్తోంది - వ్యవసాయశాఖ అధికారి
- ఆరోపిస్తున్న ఉద్యోగి స్టాక్ వివరాలు వెల్లడించాల్సి ఉందని ఒప్పుకుంది కానీ..వ్యత్యాసాలు ఉన్నాయి
- మహిళా ఉద్యోగులకు ఇలాంటి వేధింపులు ఉంటే ఎలా..రాష్ట్ర సచివాలయం ఉద్యోగుల సంఘం అధ్యక్షులు
- ఆ మహిళా ఉద్యోగి క్రాప్ బుకింగ్‌లో నిర్లక్ష్యంగా వ్యవహరించింది..సర్పంచు నరసింహమూర్తి



పాత్రికేయుల సమావేశంలో మాట్లాడుతున్న విచారణ అధికారులు



అధికారులతో మాట్లాడుతున్న సంఘం రాష్ట్ర అధ్యక్షులు

**గోరంట్ల, జనవరి 9 ప్రభాతవార్త**

తాను పనిచేస్తున్న మాతృసంస్థ పట్టు పరిశ్రమశాఖలో ఉద్యోగులపై మాదే పట్టు అంటూ వ్యవసాయశాఖ అధికారి విధి నిర్వహణలో శాఖాపరంగా వేధింపులకు గురిచేస్తున్నారని గోరంట్ల మండలంలోని వడిగేపల్లి పంచాయతీలో గ్రామ సెరికల్చర్ అసిస్టెంట్‌గా పనిచేస్తున్న దీప అనే ఉద్యోగి ఆరోపిస్తూ ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేసిన సంఘటనపై గురువారం క్షేత్రస్థాయి విచారణ చేపట్టారు. ఈ సందర్భంగా విచారణ నిమిత్తం హిందూపురం సిరికల్చర్ ఏడి సురేష్‌కుమార్ పెనుకొండ అగ్రికల్చర్ ఏడి స్వయంప్రభలు పట్టణంలోని పట్టు పరిశ్రమశాఖ కార్యాలయంలో విచారణచేపట్టారు. ఇందులో భాగంగా ఫిర్యాదు చేసిన పట్టు పరిశ్రమ శాఖ ఉద్యోగి దీపాతో పాటు ఆరోపణలు ఎదుర్కొంటున్న వ్యవసాయశాఖ మునికృష్ణ, మండల వ్యాప్తంగా పనిచేస్తున్న ఆ శాఖ మహిళా ఉద్యోగులతో వేర్వేరుగా విచారణ అధికారులు వారి వారి అభిప్రాయాలను సేకరించారు. అనంతరం విచారణ అధికారులు సురేష్ కుమార్, స్వయంప్రభలు పాత్రికేయులతో మాట్లాడుతూ ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు విచారణకు వచ్చామని వారి వారి అభిప్రాయాలను రికార్డు చేశామని వీటిని ఉన్నతాధికారులకు అందచేస్తామన్నారు. అయితే పాత్రికేయులు అడిగిన ప్రశ్నలకు సమాధానంగా వారు మాట్లాడుతూ వేధింపులు కేవలం విధి నిర్వహణలో శాఖాపరమైనవని లైంగిక వేధింపులు సంబంధించి ఎలాంటి ఆధారాలు బాధితురాలు సమర్పించలేదని తెలిపారు. ప్రధానంగా వ్యవసాయ అధికారి వేధింపులకు గురి చేస్తున్నారని బాధిత ఉద్యోగి మరో ప్రాంతానికి డిప్యుటేషన్ మీద బదిలీ అయిందని అయితే స్థానిక వ్యవసాయ అధికారి ఆమెకు నో డ్యూ సర్టిఫికెట్ మంజూరు చేయాలని అయితే బాధిత ఉద్యోగి విధి నిర్వహణలో భాగంగా రైతులకు పంపిణీ చేసే ఫర్టిలైజర్ ఎరువులు తదితర వివరాల స్టాకు వ్యవసాయశాఖ అధికారికి సమర్పించకపోవడం వల్ల ఈ సమస్య నెలకొందన్నారు. అయితే స్టాకు వివరాలు సంబంధించి 4.12 మెట్రిక్ టన్నుల నిల్వలను ఆన్‌లైన్ చేయడం పెండింగ్ వున్నట్లు వ్యవసాయాధికారి చెబుతున్నాడని అయితే ఆరోపిస్తున్న ఉద్యోగి మాత్రం 1.9 మెట్రిక్ టన్నుల నిల్వలు వున్నట్లు ఆమె ఒప్పుకున్నట్లు తెలిపారు. ఈ సంఘటనపై పూర్తిస్థాయి క్షేత్రస్థాయి విచారణలో భాగంగా వడిగేపల్లి పంచాయతీలో సైతం రైతు, సర్పంచు, కార్యదర్శి అభిప్రాయాలను సేకరించబోతున్నట్లు తెలిపారు.

### సచివాలయంలో కూర్చుని గంటల కొద్ది వేధించేవారు :

వడిగేపల్లి గ్రామ సచివాలయానికి వ్యవసాయాధికారి తనిఖీ నిమిత్తం వస్తూ గంటల తరబడి కూర్చుని ఏకపక్షంగా మాట్లాడుతూ వేధించేవాడని అతని వేధింపుల వల్ల ఉద్యోగానికి రాజీమానా చేసేందుకు సిద్ధపడి ఆమె అధికారులకు లిఖితపూర్వకంగా అందచేశారు.

### సచివాలయ విలేజ్ సెరికల్చర్ అసిస్టెంట్‌పై వేధింపులు ఎక్కువవుతున్నాయి :

సచివాలయాల్లో విధులు నిర్వహిస్తున్న విలేజ్ సెరికల్చర్ అసిస్టెంట్లపై మండల వ్యవసాయాధికారులు ఎక్కువ వేధింపులకు గురి చేస్తున్నారని ఉద్యోగులకు జీతాలు ఇచ్చేది పట్టు పరిశ్రమ శాఖ అయితే డ్రాయింగ్ ఆఫీసర్‌గా ఎంపిడిఒ వుంటారని అయితే వ్యవసాయశాఖ అధికారులు మధ్యలో వ్యవహరిస్తున్నారని అసోసియేషన్ అధ్యక్షులు అంజన్‌రెడ్డి ఆరోపించారు. ఇప్పటికైనా అధికారుల్లో మార్పులు రాకపోతే రాష్ట్రస్థాయిలో కార్యాచరణ రూపొందిస్తామని క్షేత్రస్థాయిలో జరుగుతున్న ఇలాంటి సంఘటనలను ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి నారా లోకేష్‌ల దృష్టికి తీసుకెళతామని ఆయన తెలిపారు.

### క్రాప్ బుకింగ్‌లో ఆ ఉద్యోగి నిర్లక్ష్యం ఉంది - సర్పంచు

గత ప్రభుత్వ హయాం నుండి ఆ ఉద్యోగి మా పంచాయతీలో పనిచేస్తుందని గతంలో సైతం అక్కడ బుకింగ్ విషయంలో సమగ్రంగా విధులు నిర్వహించలేని ప్రస్తుత హయాంలో సైతం ఆ ఉద్యోగి రైతుల భూములకు సంబంధించి క్రాప్ బుకింగ్ చేయలేదని ఒక సర్పంచు అయినా నా భూములకే నమోదు చేయకపోవడమే నిదర్శనమని ఆయన తెలిపారు.

# ప్రతిభ.. నైపుణ్యంతోనే ఉద్యోగ, ఉపాధి అవకాశాలు

**- జాబ్ మేళాకు విశేష స్పందన - 5121 మంది హాజరు - 1668 మందికి నియామక పత్రాలు అందజేత - మంత్రి సత్యకుమార్‌కు నిరుద్యోగుల కృతజ్ఞతలు**




జాబ్ మేళాలో ప్రసంగిస్తున్న మంత్రి కార్యాలయ ఇన్చార్జ్ హరీష్ బాబు

**ధర్మవరం, జనవరి 9 (ప్రభాతవార్త):**

ఉద్యోగ, ఉపాధి అవకాశాలు పొందాలంటే ప్రతిభతో పాటు, నైపుణ్యాలు అభివృద్ధి చేసుకోవాలని వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ యువతీ, యువకులకు సూచించారు. పరిశ్రమల ద్వారా యువతకు విస్తృతంగా ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నామని ఆయన పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్ నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో సంస్కృతి సేవా సంస్థ సౌజన్యంతో మంత్రి సత్య కుమార్ యాదవ్ సహకారంతో స్వామి వివేకానంద 162వ జయంతి సందర్భంగా ధర్మవరంలోని సీఎన్ బీ కళ్యాణ మండపంలో గురువారం మెగా జాబ్ మేళా నిర్వహించారు. నిరుద్యోగుల నుంచి ఈ జాబ్ మేళాకు విశేష స్పందన లభించింది. 99 కంపెనీల ప్రతినిధులు నిరుద్యోగ యువతీ యువకులకు ఇంటర్వ్యూలు నిర్వహించి 1668 మందికి నియామక ఉద్యోగ నియామక పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి సత్య కుమార్ యాదవ్ చరవాణి ద్వారా యువతను ఉద్దేశించి ప్రసంగించారు. ఉద్యోగాలు పొందిన యువతి యువకులకు శుభాకాంక్షలు తెలిపారు. ఒక వ్యక్తి ఉద్యోగం కోసం సుదూర ప్రాంతాలకు వెళ్లి అనేక ఇబ్బందులు ఎదుర్కోవలసి వస్తుందన్నారు. ఇలాంటి పరిస్థితుల్లో నిరుద్యోగులు ఇలాంటి జాబ్ మేళాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. నియోజకవర్గంలోని యువతకు ఉపాధి అవకాశాలు కల్పించాలనే ఉద్దేశంతో జాబ్ మేళాలు నిర్వహిస్తున్నామన్నారు. తక్కువ జీతమని నిరుత్సాహం చెందకుండా, ప్రతి ఒక్కరూ ఉద్యోగంలో చేరివృత్తి నైపుణ్యాలను పెంచుకోవాలన్నారు. కమ్యూనికేషన్ స్కిల్స్, వృత్తి నైపుణ్యాలను పెంపొందించుకుంటే అధిక జీతాలు పొందడానికి అవకాశం ఉంటుందన్నారు. రాష్ట్రంలో వివిధ పరిశ్రమలు ఏర్పాటు చేసి యువతకు పెద్ద ఎత్తున ఉపాధి అవకాశాలు కల్పిస్తామని, యువత తమ కాళ్ళ మీద తమ నిలబడి ఆర్థికంగా అభివృద్ధి చెందాలన్నారు. యువత లక్ష్యసాధన దిశగా శ్రమిస్తే విజయం తప్పకుండా వరిస్తుందన్నారు. ఈ దిశగా ప్రతి ఒక్కరు ముందుకు వెళ్లాలన్నారు. అనంతరం మంత్రి కార్యాలయ ఇన్చార్జి హరీష్ బాబు మాట్లాడుతూ... మంత్రి సత్య కుమార్ యాదవ్ ఆధ్వర్యంలో ఆయన కుమార్తె సంస్కృతి పేరిట సంస్కృతి స్వచ్ఛంద సేవా ట్రస్ట్ ద్వారా ధర్మవరం నియోజకవర్గంలోని నిరుద్యోగ యువతీ, యువకులకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించాలని సంకల్పించారన్నారు. రాష్ట్రంలోని 99 ప్రముఖ కంపెనీల ప్రతినిధులు ఈ జాబ్ మేళాలో నైపుణ్యం కలిగిన యువతీ యువకులను ఉద్యోగాలకు ఎంపిక చేశారన్నారు. నియోజకవర్గ వ్యాప్తంగా 5121 మంది నిరుద్యోగులు ఇంటర్వ్యూలకు హాజరయ్యారని హరీష్ కుమార్ తెలిపారు. కార్యక్రమంలో జిల్లా నైపుణ్యాభివృద్ధి సంస్థ అధికారి హరికృష్ణ, వివిధ కంపెనీల ప్రతినిధులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయా కంపెనీ హెచ్‌ఆర్ లను జ్ఞాపికలతో సత్కరించారు.

# ఎంఎస్‌ఎంఈ సర్వే వేగవంతం చేయండి

**- జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్**



సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ టి.ఎస్.చేతన్

**పుట్టపర్తి (కలెక్టరేట్), జనవరి 9, ప్రభాతవార్త**

జిల్లాలో పరిశ్రమ ఏర్పాటుకు ఎంఎస్ ఎం ఈ సర్వే పనులు వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్ సంబంధిత అధికారులను ఆదేశించారు. బుధవారం ఉదయం కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ లో జిల్లా పరిశ్రమలు మరియు ఎగుమతి ప్రోత్సాహక కమిటీ ( డిస్టిక్ ఇండస్ట్రీస్ అండ్ ఎక్స్పోర్ట్ ప్రమోషన్ కమిటీ డి ఐ ఈ పి సి) సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిశ్రమల జనరల్ మేనేజర్ నాగరాజు, ఏపీఐసీసీ జోనల్ మేనేజర్ సోనీ సహాని, తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ అర్హులైన పారిశ్రామికవేత్తలకు రుణాలు మంజూరు చేయాలన్నారు. ఇదివరకే పరిశ్రమల స్థాపనకు కేటాయించిన ప్లాట్లలో పరిశ్రమలు ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత శాఖ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. జిల్లాలో పరిశ్రమలు స్థాపించడానికి వచ్చిన దరఖాస్తులు క్షుణ్ణంగా పరిశీలించి అర్హుల జాబితా సిద్ధం చేయాలి, ఎలాంటి పెండింగ్లో ఉండకుండా చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులను ఆదేశించారు అనంతరం పరిశ్రమల ఏర్పాటుకు సంబంధించి ఇప్పటివరకు పరిశ్రమల శాఖ తీసుకున్న చర్యలపై జిల్లా కలెక్టర్ సమీక్షించారు. అలాగే జిల్లాలో పరిశ్రమల స్థాపనకు సంబంధించిన అనుమతులు నిర్ణీత గడువులోగా మంజూరు చేసే దిశగా చర్యలు చేపట్టాలని పరిశ్రమల శాఖ అధికారులను ఆదేశించారు. సింగల్ డెస్క్ పోర్టల్ లో పెండింగ్ లో ఉన్న 10 పరిశ్రమల కు సంబంధించిన అనుమతులు మంజూరు చేయాలని సమావేశంలో తీర్మానించారు. సింగిల్ డెస్క్ పోర్టల్‌లో, ఓఆర్‌డబ్ల్యూ పరిశ్రమల స్థాపన కోసం సంబంధిత విభాగాల నుండి 3994ఆమోదాలు/అనుమతుల జారీ కోసం వ్యవస్థాపకులు దరఖాస్తు చేసుకున్నారు. 3994లో 3883 ప్రతిపాదనలు సమర్థులైన ఆంథూరిటీలచే ఆమోదించబడ్డాయి మరియు 51 తిరస్కరించబడ్డాయి. ఎస్ఎల్ఎ పరిధిలో 10 ప్రతిపాదనలు ప్రాసెస్‌లో ఉన్నాయి పేర్కొన్నారు డిపార్ట్మెంట్ ఎన్విరాన్‌మెంటల్ ఇంజనీర్, ఆధ్వర్యంలో ఎపిపిసిబి-10 పెండింగ్లో ఉన్నాయన్నారు. వాటిని జనవరి 31వ తేదీ లోపు ప్రక్రియ పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. భూగర్భజల విభాగంలో పెండింగ్ లో ఉన్న దరఖాస్తులన్నీ క్షుణ్ణంగా పరిశీలించి అర్హత జాబితా సిద్ధం చేయాలని తెలిపారుపరిశ్రమలకు సంబంధించి రాయితీల్లో ఎలాంటి పెండింగ్లో పెట్టుకోకుండా త్వరితగతిన చర్యలు చేపట్టాలని తెలిపారు. 20 యూనిట్లు ఆమోదించడం జరిగిందని తెలిపారు, వడ్డీ రాయితీ, పెట్టుబడి రాయితీ, జీఎస్టీ రాయితీ, పవర్ రాయితీ కల్పించడం జరిగిందని కమిటీలో ఆమోదించడం జరిగిందని తెలిపారు. పిఎంఇజిబి కింద జిల్లాలోని బ్యాంకులు మంజూరు చేసి మార్జిన్ మనీ కోసం పెట్టిన క్లైములను కెవిఐసి వారు వెంటనే విడుదల చేయవలసిందని తెలిపారు. అదేవిధంగా మూడు సంవత్సరాలు పూర్తి చేసుకున్న పిఎంఇజిపి యూనిట్ల వారికి థర్డ్ పార్టీ పరిశీలించి మార్జిన్ మనీ పరిశ్రమల వారికి విడుదల చేయవలసి ఉందని తెలిపారు. పిఎంఇజిపి పథకంలో నిరుద్యోగులైన యువతను ప్రోత్సహించి పరిశ్రమలు స్థాపించడానికి 20 లక్షల నుంచి 50 లక్షలు రూపాయలు వరకు కేంద్ర ప్రభుత్వం రుణ సహాయం అందజేయడం జరుగుతుందని తెలిపారు ఈ పథకంపై నిరుద్యోగ యువతకు అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎల్ డి ఎం రమణ కుమార్, డిపిఓ సమత, కమిషనర్ ప్రహల్లాద, స్కిల్ డెవలప్మెంట్ అధికారి రాజేష్, సాంఘిక సంక్షేమ శాఖ అధికారి శివ రంగ ప్రసాద్ , నాబార్డ్ ప్రతినిధి అనురాధ. కమిటీ సభ్యులు సుదర్శన్, చేనేటి అసనాపురం, డిక్కీ ప్రతినిధి వెంకటరమణ, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# బిసి సంక్షేమ శాఖలో అవినీతి సొర చేప

**- గాలాలకు ఎరలు వేస్తూ బదిలీల దందాలు కొనసాగిస్తున్న వైనం - ఎమ్మెల్యేల సిఫారస్సులు సైతం బేఖాతర్ - అసందర్భపు బదిలీల్లో కలెక్టర్‌కే బురిడి**








రవీంద్రరెడ్డికి ఇన్‌చార్జ్ బాధ్యతలు అప్పగిస్తూ 4-12-2024లో జారీ చేసిన ఉత్తర్వులు , రవీంద్రరెడ్డి నుంచి బాధ్యతలు తీసుకోవాలంటూ సాంబశివుడుకి జారీ చేసిన ఉత్తర్వులు, ఎమ్మెల్యే సిఫార్సు చేసిన లేఖ



**కదిరి, జనవరి 9 ప్రభాతవార్త**

బిసి సంక్షేమ శాఖలో ఓ అవినీతి సొర చేప భారీగా అవినీతి దందాకు తెర లేపినట్లుగా సర్వత్రా విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. బదిలీల పేరిట అధికారి చేస్తున్న హల్‌ఛల్ అంతా ఇంతా కాదన్న ఆరోపణలు ఉన్నాయి. బదిలీలప్రక్రియ ఇష్టాను సారంగా వ్యవహరిస్తూ, నియంతలా వ్యవహరిస్తున్నట్లు తెలుస్తోం ది. ముఖ్యంగా బిసి వెల్ఫేర్ శాఖలో విద్యార్థిని, విద్యార్థులకు సరైన సమయంలో అన్ని వసతులు సౌకర్యాలు కల్పించడంలో కీలక పాత్ర పోషిస్తున్న విషయం అందరికీ తెలిసిందే. కొన్ని హాస్టళ్లలో వార్డెన్ల కొరత కారణంగా వీరి అవసరాన్ని ఆసరాగా చేసుకుని ఆ అధికారి చేస్తున్న లోపాయికారి ఒప్పందానికి తిరుగులేదన్న విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. మరీ ముఖ్యంగా బిసి సంక్షేమ శాఖలో హాస్టల్ వార్డెన్లకు సంబంధించి బదిలీల అర్హతలను ప్రామాణికంగా ఏవైనా ఆరోగ్య విషయాలకు సంబంధించి కానీ బదిలీలు చేయాల్సి ఉంటుంది. అయితే ఇందుకు విరుద్ధంగా సదరు అధికారి ఎమ్మెల్యే, ఇతర ప్రజాప్రతినిధుల సిఫార్సులను సైతం బేఖాతరు చేస్తూ కలెక్టర్‌ను సైతం బురిడీ కొట్టించి, మూడు పువ్వులు, ఆరు కాయలుగా తన అవినీతి అక్రమాలతో కొనసాగిస్తూ లక్షలాది రూపాయల డబ్బులు దండుకుంటున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. ఇందుకు సంబంధించి మచ్చుకు కొన్ని వార్డెన్ల బదిలీలను ప్రభాతవార్త పరిశోధనలో వెల్లడైంది. ఇన్‌చార్జ్ బదిలీ కావచ్చు, ఫుల్ అడిషనల్ చార్జ్ (ఎఫ్ఎసి) బదిలీలు కావచ్చు అడ్డగోలుగా బదిలీలు చేయడంతో ఆ బిసి వెల్ఫేర్ అధికారి భారీగా చేతి వాటాన్ని ప్రదర్శించి వార్డెన్లను ముప్పు తిప్పలు పెట్టి మూడు చెరువులు నీరు తాగించడంలో సిద్ధ హస్తురాలుగా పేరెల్లినట్లు విమర్శలు ఉన్నాయి. ఓడి చెరువు మండలం గౌనిపల్లి నుంచి కదిరి ప్రీ మెట్రిక్యులేషన్ హాస్టల్ వార్డెన్ లక్ష్మినారాయణను నియమిస్తూ 3-9-2024న సంబంధిత బిసి వెల్ఫేర్ అధికారి ఉత్తర్వులు జారీ చేసింది. అయితే సదరు వార్డెన్ తీరా అక్కడికివెళ్లి జాయిన్ అవుదామని వెళితే అక్కడ విధులు నిర్వహిస్తున్న వార్డెన్ జయరామిరెడ్డి రిలీవ్ ఆర్డర్ ఇవ్వకుండా విధులు నిర్వహిస్తున్నారు. దీంతోపాటు 4-12-2024న కదిరి రూరల్ మండలం పట్నం బిసి హాస్టల్‌కు ఓడి చెరువు మ ండలంలోని సాంఘీక సంక్షేమ సమీకృత బాలుర వసతి గృహంలో విధులు నిర్వహిస్తున్న రవీంద్రరెడ్డిని పట్నంలో విధులు నిర్వహించాలని ఆర్డర్ వేశారు. అయితే రవీందర్‌రెడ్డి, ఆర్డర్ వేసినప్పటి నుంచి జనవరి 5-2025వరకు విధుల్లో చేరకుండా తనకు పట్నం 35 కిలోమీటర్లు ఉన్నందున విధులు నిర్వహించడానికి తనకు చేతకాదంటూ రాత పూర్వకంగా రాయించి ఇచ్చారు. నెల రోజులుగా లక్ష్మినారాయణ అక్కడే విధులు కొనసాగిస్తూ వస్తున్నారు. అయితే 4-1-2025న కదిరి ఎస్టీ సంక్షేమ వసతి గృహంలో విధులు నిర్వహిస్తున్న సాంబశివుడు పట్నం ఇన్‌చార్జ్‌గా బాధ్యతలు నిర్వహించాలని ఉత్తర్వులు జారీ చేశారు. ఉత్తర్వుల్లో రవీంద్రరెడ్డి నుంచి బాధ్యతలు తీసుకోవాలని ఉంది. అయితే రవీంద్రరెడ్డి విధుల్లో చేరకపోవడంతో అక్కడ విధులు ఎవరు నిర్వహిస్తున్నారో నిషితంగా పరిశీలించి ఉత్తర్వులు జారీ చేయాల్సిన అధికారి క ఆసులకు కక్కుర్తి పడి ఎద్దు ఈనిందని గాటికి క ట్టే అన్న చందాన ఆర్డర్ ఇచ్చిన పరిస్థితి అద్దం పడుతోంది. ఇలా డొంక తిరుగుడు బదిలీలు చేస్తూ త్రాసులో ఎవరు ఎక్కువ బరువు పెడితే వారివైపే మొగ్గు చూపి తన పబ్బం గడుపుకుని భారీగా అవినీతి దందాకు తెరలేపినట్లు విమర్శలు గుప్పు మంటున్నాయి. బదిలీ కుంభకోణంలో ఆ అధికారి చేస్తున్న ధ్వంద నీతి రాజకీయాలకు డివిజన్ స్థాయి అసిస్టెంట్ బిసి వెల్ఫేర్ అధికారులు ఒక పక్క తలలు పట్టుకుంటుండగా వార్డెన్లు ఎప్పుడు ఎక్కడ బదిలీల ఆర్డర్లు వస్తాయో అంటూ బెంబేలెత్తే పరిస్థితులు దాపురించాయి. మరొక అడుగు ముందుకువేసి ఒకరిద్దరు వార్డెన్లు బదిలీలవిషయంలో బాహాబాహికి దిగి ఆ అధికారి అవినీతి దందాకు ఊతమిచ్చినట్లుగా సత్యసాయి జిల్లా వ్యాప్తంగా చర్చనీయాంశమైంది. అంతేకాక ఏవైనా అత్యవసర పరిస్థితుల కారణంగా, సిబ్బంది కొరత ఉన్న సమయంలో క్షేత్రస్థాయిలో హాస్టల్‌కు మరో హాస్టల్‌కు సమీపంలో ఉన్న వార్డెన్లకు బదిలీల ఉత్తర్వులు చేపట్టాల్సి ఉంటుంది. అయితే క్షేత్రస్థాయిలో ఇవేవీ పట్టించుకోకుండా సందర్భం అనగా సంక్లిష్టపరిస్థితుల్లో క్రైటేరియామేరకు బదిలీలను చేయాల్సి ఉంటుంది. అయితే ఇవేవీ పట్టించుకోకుండా సదరు అధికారి తనకు అనుకూలమైన వారకిని గుప్పెట్లో పెట్టుకుని హాస్టల్ వార్డెన్ల బదిలీల్లో భారీ కుంభ కోణానికి తెర లేపినట్లు ఆరోపణలు గుప్పు మంటున్నాయి. ఏది ఏమైనా బిసి వెల్ఫేర్ శాఖలో బదిలీల ప్రక్రియలో ఆ అవినీతి సొర చేప చేస్తున్న అవినీతి బాగోతానికి కలెక్టర్ చొరవ తీసుకుని చర్యలు తీసుకోవాలని పలు కుల సంఘాల నాయకులు, విద్యార్థి సంఘాల నాయకులు కోరుతున్నారు.

02ATP27_02ATP27.qxd 09-01-2025 PM 10:44 Page 1



## వైకుంఠ ఏకాదశి కి ముస్తాబైన రంగనాథ స్వామి దేవాలయం

బ్రహ్మసముద్రం, జనవరి 9 ప్రభాతవార్త

మండల పరిధిలోని వేపుల పర్తి గ్రామము నందు శ్రీ రంగనాథ స్వామి దేవాలయం నందు ముక్కోటి ఏకాదశి(వైకుంఠ ఏకాదశి )కి స్వామివారి దేవాలయంను రంగురంగుల దీపాలతో విశేషపూలతో శ్రీరంగనాథ స్వామి వారిని మరియు.పద్మావతిని అలంకరించి పూజలు నిర్వహించారు.రాయల సీమామ.తెలంగాణా రాష్ట్రాల్లో ఎక్కడను ఇటువంటి పవిత్రమైన దేవాలయం లేదన్న వినతి.ఇచ్చటఅతిపురాతనమైన ఈ దేవాలయంను.చోళరాజుల పరిపాలనలోనిర్మించినట్టు శాసనాలు చెబుతున్నాయి.ముఖ్యంగా దేవాలయ న్ని నిర్మిత మే ఉత్తర ద్వారంగా నిర్మించబడింది ముఖద్వారం గర్భాలయం మొత్తం ఉత్తర ద్వారంగా నిర్మించబడింది రెండుమూడు రాష్ట్రాలనుండి ఈ రంగనా థ స్వామి దర్శించుకొనడానికి భదక్తాదులు వేలసంఖ్యలో వచ్చి స్వామివారినిందర్శించుకొని మొక్కులు.తీర్చుకొనుచుంటారు.అదేవిధంగా చైత్ర మాసంలో శ్రీరామ నవమినాడు స్వామివారి తేరు జరుగుతూ10 రోజులు పండుగ కార్యక్రమంలో స్వామి వారికి పూజలు నిర్వహిస్తుం టారు.ప్రతిరోజూ భక్తాదులకు అన్నదానమం జరుగుతుంటుంది.స్వామివారి కి మాన్యం భూమి తోప్రతియే ట అభివృద్ధి కార్యక్రమాలు చేస్తూ ఉంటారు. ఈ దేవాలయం నందు విశేషంగా పెళ్ళిళ్ళు జరుపుతుంటారు భోజన మంటపం కళ్యాణమండపం ఈ దేవాలయం నందు సదుపాయములు కలవు కావున భక్తులు భారీ సంఖ్యలో వచ్చి స్వామివారిని దర్శనం చేసుకొని స్వామివారికి పాత్రులు కాగలరని ఆలయంకమిటి సభ్యులు మరియు దేవాదాయ అధికారి ప్రజలకు తెలియచేశారు.

## గర్భిణీ స్త్రీలకు వైద్య పరీక్షలు

కంబదూరు , జనవరి 9 ప్రభాతవార్త


గర్భిణీ స్త్రీలకు సూచనలిస్తున్న డాక్టర్ ప్రసన్నకుమార్

కంబదూరు మండలం నూతిమ డుగు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యాధికారి డాక్టర్ ప్రసన్నకుమార్ ఆధ్వర్యంలో గురు వారం ప్రధాన మంత్రి సురక్షిత మాతృత్వ కార్యక్ర మాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గర్భిణీ స్త్రీలకు బీపీ, షుగర్, మరియు హెచ్ బి హిమోగ్లోబిన్ తదితర వైద్య పరీక్షలు నిర్వహించి కష్టతరమైన గర్భవతులను ఉన్నత స్థాయి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు పరీక్షల నిమిత్తం పంపించడం జరిగిందని డాక్టర్ ప్రసన్నకుమార్ తెలియజేశారు. గర్భిణీ స్త్రీలు ఆరోగ్యంగా ఉండాలంటే పౌష్టికాహారాన్ని తీసుకోవాలని ఆయన సూచించారు. వైద్య పరీక్షలు తప్పనిసరిగా చేయించుకోవాలని తద్వారా జన్మించే పిల్లలు ఆరోగ్యంగా ఉంటారన్నారు. వైద్య పరీక్షలకు వచ్చిన గర్భిణీ స్త్రీలకు భోజన సౌకర్యం కల్పించారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కిడ్నీ వ్యాధి బాధితురాలకు రూ. 15వేలు ఆర్థిక సాయం

- ఇన్ఫినిటీ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ బద్దే నాయక్

శెట్టూరు, జనవరి 9 ప్రభాతవార్త

కిడ్నీ వ్యాధి తో బాధ పడుతూ... చికిత్స చేయించుకొనేందుకు ఇబ్బంది పడుతున్న బాధితురాలకు ఇన్ఫినిటీ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ బద్దే నాయక్ ఆర్థిక సాయం చేశారు. ఇందులో భాగంగానే గురువారం శెట్టూరు మండలం లక్ష్మంపల్లి గ్రామానికి చెందిన బోయ సరస్వతమ్మ గత 3 నెలలుగా కిడ్నీలు ఫెయిల్ అవ్వడంతో వారానికి మూడు సార్లు డయాలసిస్ చేయాల్సింది. మందులు రవాణా తదితర వాటి కోసం వారానికి 8 వేల వరకు ఖర్చు అవుతోంది. చికిత్స కోసం చేతిలో చిల్లి గవ్వ లేక,ఎక్కడ అప్పు కూడా పుట్టక ఇబ్బంది పడుతున్నప్పుడు గ్రామ యువకుల సలహాతో ఇన్ఫినిటీ చారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షులు బద్దేనాయక్ గారిని సంప్రదించగా మాకొడికి పాఠశాలలో విరామ సమయంలో సరస్వతమ్మ కుమారుడు అశోక్ ఉపాధ్యాయురాలు ఈశ్వరమ్మ చేతులు మీదుగా 15,000/ నగదును అందించి తన ఉదార స్వభావాన్ని చాటుకున్నారు ప్రస్తుతం సరస్వతమ్మ అనంతపురం ఓ ఆసుపత్రిలో చికిత్స తీసుకుంటోంది ఆపదలో ఉన్న అశోక్ గారి కుటుంబా నికి ఆదుకున్నందుకు గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు.కార్యక్రమంలో: మాకొడికి పాఠశాల ఉపాధ్యాయురాలు ఈశ్వరమ్మ,లక్ష్మంపల్లి గ్రామస్తులు లక్ష్మణ్ శ్రీధర్ పాల్గొన్నారు.

## ఘనంగా వేమన పద్య పఠన పోటీలు


విద్యార్థులతో ఉపాధ్యాయుల దృశ్యం

బ్రహ్మసముద్రం జనవరి 19 ప్రభాతవార్త

ప్రజాకవి వేమన జయంతిని పురస్క రించమని వేమన ఫౌండేషన్ అనంత పురం వారి సహకారం తో జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల బ్రహ్మసముద్రం నందు విద్యార్థులకు వేమన పద్య పఠన పోటీలను నిర్వహించారు. గెలుపొందిన విద్యార్థులకు బహుమతులను అందజేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశం లో ప్రధానోపాధ్యాయులు చంద్రమోళి గారు మాట్లాడుతూ వేమన రచించిన నీతి పద్యాలను అందరూ చదువుకోవాలని, పద్యాలలోని నీతిని గ్రహించి సమాజ హితం కోసం ప్రతి ఒక్కరూ పాటుపడాలని విద్యార్థులకు తెలియ జేశారు. ఈ సమావేశంలో తెలుగు ఉపాధ్యాయులు రవికుమార్ మాట్లాడుతూ విద్యార్థులకు మంచి బహుమతులు పంపిన వేమన ఫౌండేషన్ అనంతపురం వారికి ప్రత్యేకమైన కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు హనుమంత రెడ్డి, వెంకటనారాయణ, బ్రహ్మ చైతన్య, విజయలక్ష్మి, సాయి గీత, అర్చన, గోపాల్ నాయక్, కృష్ణమూర్తి శ్రీనివాసులు, ఇబ్రహీం తదితరులు పాల్గొన్నారు.

## రీసర్వే పైలెట్ ప్రాజెక్ట్ పై అవగాహన సదస్సు


గ్రామసభలో మాట్లాడుతున్న ఆర్డీవో వసంత బాబు

కంబదూరు ,జనవరి 9, ప్రభాతవార్త

రైతుల భూములకు సంబంధించిన రీ సర్వేలో భాగంగా కంబదూరు మండల పరిధిలోని కర్తనపర్తి గ్రామాన్ని రీసర్వే పైలట్ ప్రాజెక్ట్ కింద ప్రభుత్వం ఎంపిక చేసినట్లు తహసీల్దార్ బాల కిషన్ తెలియ జేశారు. రీసర్వే పైలట్ ప్రాజెక్ట్ ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని గురువారం కర్తనపర్తి గ్రామంలో రెవెన్యూ అధికారులు నిర్వహించారు. ఈ ప్రత్యేక గ్రామ సభకు కళ్యాణ దుర్గం ఆర్ డి ఓ వసంత బాబు హాజరయ్యారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రీసర్వే పైలెట్ ప్రాజెక్టు ద్వారా గ్రామస్తులు భూ హక్కులను మరింత నిర్ధారితంగా చేసుకోవడానికి ఈ ప్రాజెక్టు ఎంతో ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. ఈ రీ సర్వే లో రైతుల భూములకు సంబంధించిన సరిహద్దులు కచ్చితంగా గుర్తించబడతాయని అవగాహన కల్పించారు. అంతేకాకుండా భూ రికార్డుల పారదర్శకతను పెంపొందించడానికి ఈ సర్వే ఎంత తోడ్పడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## తిరుమల అధికారుల వైఫల్యం.. సామాన్య భక్తుల ప్రాణాలు పాలిట శాపం.

ఆమ్ ఆద్మీపార్టీ జిల్లా అధ్యక్షులు బాబు.

రాయదుర్గం, జనవరి 09 ప్రభాతవార్త:



ఆమ్ ఆద్మీపార్టీ జిల్లా అధ్యక్షులు వెంకటరమణ బాబు

భక్తులకు వైకుంఠవాసుడి దర్శనం చేయించాల్సిన వారే ప్రాణాలు తీస్తుంటే ఇంకెవ్వరిని నమ్ముకోవాలని ఆమ్ ఆద్మీ పార్టీ జిల్లా అధ్యక్షులు బి.వెంకటరమణ బాబు పేర్కొన్నారు. ఈ మేరకు గురువారం ఆయన ఓ పత్రికా ప్రకటన విడుదల చేస్తూ మాట్లాడారు. నిన్న రాత్రి జరిగిన వైకుంఠ ఏకాదశి దర్శన టోకెన్స్ వితరణ భాగంలో జరిగిన తొక్కిసలాటలో ఇప్పటికి సుమారు 6మంది భక్తులు ప్రాణాలు విడిచారన్నారు. ఇంకా ఎంతో మంది ఆసుపత్రిలో చికిత్స పొందుతు ప్రాణాలతో కొట్టుమిట్టాడుతున్నారన్నారు. ప్రాణాలు కోల్పోయిన భక్తుల కుటుంబాలకు టిటిడి అన్ని విధాలా ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ప్రస్తుతం చికిత్స పొందుతున్న వారందరికి మెరుగైన వైద్యం చేయించాలని డిమాండ్ చేశారు. ఇది టిటిడి చరిత్రలోనే మాయని మచ్చ అని, టిటిడి తీసుకున్న అనాలోచిత నిర్ణయాల వల్లన లక్షలాది మంది వచ్చిన భక్తులకు భద్రత కల్పించడంలో పూర్తిగా వైఫల్యం చెందారని, ఆమ్ ఆద్మీ పార్టీ అభిప్రాయపడిందన్నారు. భగవంతుడి దర్శనం వైకుంఠేకాదశి రోజున వైదకుంఠ ద్వార ప్రవేశ దర్శనం కోసం వివిధ ప్రాంతాల నుంచి విచ్చేసిన భక్తులకు సరైన సౌకర్యాలు, భద్రత కల్పించి, ప్రణాళిక లేకుండా తొక్కిసలాటకు కారణమైన అధికారులపై చర్యలు తీసుకోవాలని, టిటిడి చరిత్రలో ఇంత పెద్ద ఘోరం జరగడం ప్రథమని, గత 56సంవత్సరాలలో ఈ ఘోర సంఘటనకు బాధ్యులు ఉన్నతాధికారులు కాదా అని, శ్రీవారి భక్తుల తరుపున ఆయన ప్రశ్నించారు. గత ప్రభుత్వం విధి విధానాలు సరిగా లేవనే కాదా ఈ త్రికుట వర్గానికి ప్రజలు పట్టం కట్టారని, గత ప్రభుత్వ విధానాలనే అములుచేస్తూ భక్తుల పాలిట శాపంగా మారుతున్నారన్నారు. భక్తులకానుకలతో ఉన్నతాధికారులు జీవనం సాగిస్తూ, ప్రభుత్వం పాలకులుగా కొనసాగుతున్నారన్నారు. పాలకమండలి సభ్యులు ముప్పైమందికి పైగాఉన్నారు దేనికి?, భక్తులుసంపాదనలతో రాజమార్యా దలు పొందుతున్న అధికారులు, పాలకమండలి సభ్యులు ఏమయ్యారని, భగవంతుడి భక్తులకు సేవ చేయ్యమని మండలి సభ్యులుగా నియమించ బడ్డారని, వారు రోజు కాకపోయినా భగవంతుడిని పర్వదినాలలో ఆయన ఒకొక్కక్కరు ఒక్కో చోట ఉండి, పర్యవేక్షణ చేయ్యలేరా, అలాగే దేవస్థానం యొక్క కళ్యాణ మండపాలు ప్రతి ప్రాంతంలో ఉన్నాయని, అక్కడి నుండి అయినా అన్లైన్ టికెట్లు విడుదల చేయచ్చునని, టికెట్ పొందిన వారు వారికి కేటాయించి, టైంస్లాట్ పక్కన రప్పించవచ్చునని, తండోపతండాలుగా లక్షలాది మందిని వైకుంఠం దర్శనం టికెట్ల పేరుతో రప్పించి, భక్తుల మరణానికి కారణం కావడం సమంజసమా? అన్నారు. ఇప్పటికైనా కళ్ల తెలిరి శ్రీవారి భక్తులతోటి అఖిలపక్ష రాజకీయ నేతలతోటి, టిటిడి అధికారులు నెలకొకసారైనా సమావేశాలు నిర్వహించి వారి అభిప్రాయాలను తీసుకొని భక్తులకు రక్షణ కల్పించాల్సిన బాధ్యత ఉందని కోరారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు.

## పలు గ్రామాల్లో ఎంఆర్పిఎస్ నాయకుల పర్యటన.

రాయదుర్గం రూరల్, జనవరి 09 ప్రభాతవార్త:


సచివాలయ ఉద్యోగస్తులకు జాబితాలను అందిస్తున్న ఎంఆర్పిఎస్ నాయకులు.

మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు నియోజ కవర్గంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం చేపట్టిన కులగనన సచివాలయంలో ఎస్సీ జాబితాలపై మండ ల పరిధిలోని గ్రామదట్ల, వీరాపురం, ఆర్బి వంక తదితర గ్రామాల్లో ఎంఆర్పిఎస్ జిల్ల అధ్యక్షుడు హరిగోపాల్ మాదిగ ఆధ్వర్యంలో గురువారం విసృతంగా పర్యటించారు. ఈ సందర్భం గా ఎస్సీ జాబితాను పరిశీలించి జాబితాలో తప్పొప్పులను సరిచేసి పేర్లు కొంతమంది లేవని వాటిని కూడా చేర్చాలని గ్రామ సచివాలయ సిబ్బందికి వినతిపత్రం అందించారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కులగణనపై ఈ నెల 12వ తేదీ వరకు మరొక్కసారి అవకాశం కల్పించిందని, కనుక ప్రతి మాదిగ పల్లెలో దండోరా వేయించాలని తెలియజేయాలని కోరారు. ఈ కార్యక్రమం లో ఎంఆర్పిఎస్ నాయకులు భీమరాజు మాదిగ, గలగల శ్రీను మాదిగ, మాదిగ జర్నలిస్టు ఫోరం నాయకులు ఎం.గోపాల్, రాయదుర్గం మండల నాయకులు గ్రామదట్లకోటి,వన్నూరప్ప, కులపెద్దలు పాల్గొన్నారు.

## అండర్ పాస్ సమస్యను పరిష్కరించండి


బళ్లారి ఎంపి తుకారంతో చర్చిస్తున్న ఆర్యవైశ్య డైరెక్టర్ నాగళ్ళి రాజు తదితరులు.

డి.హీరేహళ్, జనవరి 09 ప్రభాతవార్త:

బళ్లారి నుండి డి.హీరేహళ్ మీదుగా బెంగళూరు వెళ్లే 150ఏ జాతీయ రహదారికి డి.హీరేహళ్ మండల కేంద్రంలో ఎన్హెచ్ఏ అధికారులు నిర్మించ తలపెట్టిన ఫ్లై ఓవర్ వాహనాల అండర్ పాస్ సమస్యకు పరిష్కారం చూపాలని తెదేపా నాయకుడు, ఆర్యవైశ్య డైరెక్టర్ నాగళ్ళి రాజు, గ్రామస్తులు బళ్లారి ఎంపి తుకారంను కలిసి విన్నవించారు. గురువారం ఆర్యవైశ్య డైరెక్టర్ డి.హీరేహళ్ ర్పజలతో కలిసి కర్ణాటక సొండూరులో ఎంపిని కలిసి మండల కేంద్రంలో వాహనాల అండర్ పాసును పెద్దది చేయాల్సి ఉండగా గ్రామాలకు వెళ్లే రహదారులకు నిర్మించినట్లుగా చిన్నదిగా వాహనాల అండర్ పాస్ను ఎన్హెచ్ఏ నిర్మించ తలపెట్టారని వారు ఎంపి దృష్టికి తీసుకెళ్లారు. ఈ వాహనాల అండర్ పాస్ పనులు జరగకుండా తాము అడ్డుకుంటుండగా ఎన్హెచ్ఏ అధికారులు, రోడ్డు నిర్మాణ కాంట్రాక్టర్ పోలీసులు చివరిగా మాకు సంక్రాంతి పండుగ ముగిసేదాకా గడువు ఇచ్చినట్లు వారు ఎంపికి తెలిపారు. సమస్యను పూర్తిగా విన్న ఎంపి చరవాని ద్వారా ఎన్హెచ్ఏ పిడితో చర్చించి సమస్యను పరిష్కరించేందుకు చర్యలు చేపట్టాలని తన వంతు సహాయంగా కేంద్ర రవాణా శాఖ మంత్రి వద్ద చర్చించి వాహనాలు అండర్పాస్కు అవసరమయ్యే అదనపునిధులను మంజూరు చేస్తానని ఎంపి సూచించినట్లు వారు తెలిపారు. అవసరమైతే మీరు ఘటనా స్థలంకు వస్తే అక్కడే సమస్య విషయమై చర్చించి నిర్ణయం తీసుకుందామని ఎంపి పీడికి సూచించినట్లు ఆర్యవైశ్య డైరెక్టర్ తెలిపారు.

## తొలి మహిళా ముస్లిం విద్యావేత్తకు ఘన నివాళులు

గుత్తి, జనవరి 9 ప్రభాతవార్త


నివాళులు అర్పిస్తున్న దృశ్యం

భారతదేశపు తొలి ముస్లిం విద్యావేత్తగా ప్రసిద్ధిగాంచిన ఫాతిమాషేక్ 194వ జయంతిని గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గుత్తి ఆర్ఎస్లోని సామాజిక అభ్యుదయ వాదుల సమక్షంలో ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఆమె జ్యోతిరావుపూలే, సావిత్రిబాయిపూలేల సహచరాలిగా చేసిన సంఘ సేవ విద్యా సేవను స్మరించుకున్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ వరదరాజులు, మస్తాన్, జిఎం బాష, అక్బర్సాబ్, జలీల్, గుప్తా, షఫీ, గోపాల్రావు, తదితరులు పాల్గొన్నారు.

## అంగ రంగ వైభవంగా సంక్రాంతి సంబరాలు

మనిషి ఆప్యాయతను గుర్తు చేస్తున్న శ్రీ వివేకానంద హై స్కూల్


ప్రదర్శిస్తున్న గంగిరెద్దుల నృత్యం

కళ్యాణదుర్గం రూరల్ జనవరి 09 ప్రభాతవార్త

పట్టణ పరిధిలోని శ్రీ వివేకానంద హై స్కూల్ నందు గురువారం రోజున సంక్రాంతి సంబరాలు అట్టహాసంగా నిర్వహించారు భోగి, సంక్రాంతి, కనుమ రోజులలో ఏ కార్యక్రమాలు నిర్వహిస్తారో ఆ కార్యక్రమాలను కళ్ళకు అద్దినట్టుగా ప్రదర్శించడం జరిగింది..మరి ముఖ్యంగా ముగ్గుల పోటీలు కూడా నిర్వహించడం జరిగింది.. ముగ్గుల పోటీలలో గెలుపొందిన వారికిమొదటిబహుమతిగా 9000/ గుణమ్మరెండవ బహుమతిగా 6000/ రాధిక, చిట్టెమ్మ మూడవ బహుమతిగా 3000/గెలుపొందిన వారికి శ్రీ వివేకానంద స్కూల్కరస్పాండెంట్ సునీత సంగప్ప చేతుల మీదుగా నగదు అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా అకాడమిక్ డైరెక్టర్ నరసింహా చారి మాట్లాడుతూ సంక్రాంతి అంటేనే ఒక కొత్త రకమైనటువంటి శక్తి అని ఆనందమని తెలియజేయడం జరిగింది ఈకార్యక్రమంలో తి.న్ తిప్పేస్వామి, ప్రధానోపాధ్యాయులు వన్నూరు స్వామి, ఖాసీం, ఉపాధ్యాయ బృందం, తల్లిదండ్రులు, పిల్లలు పాల్గొనడం జరిగింది.

## నేడు వరిగడ్డి వేలం పాట

కణేకల్లు, జనవరి 09 ప్రభాతవార్త:

కణేకల్లు వ్యవసాయ విత్తన ఉత్పత్తి క్షేత్ర కార్యాలయంలో నేడు 10వ తేదీన వరిగడ్డిని బహిరంగ వేలం నిర్వహిస్తున్నట్లు ఫామ్ ఏడిఏ నారాయణ నాయక్ తెలిపారు. ఎస్ఎస్ఎంపిడి ఫామ్కు చెందిన ఖరీఫ్ 2024సీజన్కు సంబంధించిన 140ఎకరాల వరిగడ్డిని శుక్రవారం మధ్యాహ్నం 12గంటల30నిమిషాలకు అందరి సమక్షంలో బహిరంగ వేలం నిర్వహిస్తున్నట్లు తెలిపారు వేలం పాటలో పాల్గొన దలచిన వారు అసిస్టెంట్ డైరెక్టర్ ఎస్ఎస్ఎంఎఫ్ సేల్స్ ప్రొసీడ్స్ పేరున లక్ష రూపాయలు బ్యాంకు డిమాండ్ డ్రాఫ్టు మాత్రమే కార్యాలయానికి సమర్పించి వేలం పాటలో పాల్గొనవచ్చని ఏడిఏ నారాయణ నాయక్ తెలిపారు.

## పల్లె పండుగకు ప్రభుత్వ విప్ కాలవ రాక


నూతనంగా నిర్మించిన సిసిరోడ్లు, పశువుల షెడ్ను పరిశీలిస్తున్న అధికారులు

గుమ్మఘట్ట, జనవరి 09 ప్రభాతవార్త:

మండల పరిధిలోని గలగల గ్రామంలో ఈ నెల 11వ తేదీన(శనివారం)నూతన నిర్మించిన సీసీ రోడ్లను మరియు పశువుల షెడ్ను ప్రారంభించడానికి ముఖ్యఅతిథులుగా ప్రభుత్వ విప్, రాయదుర్గం శాసనసభ్యులు కాలవ శ్రీనివాసులు రానున్నారని మండల క్లస్టర్ ఇన్చార్జ్ కాలవ సన్నన్న పేర్కొన్నారు. కావున ఈ పర్యటన ఏర్పాట్లను గురువారం గ్రామ నాయకులతో కలిసి పర్యావేక్షించి పరిశీలించారు. ఈ కార్యక్రమానికి మండలంలోని తెదేపా నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు తరలివచ్చి ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో బేలోడు సంజీవ, పైదొడ్డి రాజు, లోకేష్ పాల్గొన్నారు.

## మహిళా పారిశుద్ధ్య కార్మికులకు చీరలు పంపిణీ

గుంతకల్లు, జనవరి 9 ప్రభాతవార్త


కార్మికులకు చీరలు పంపిణీ చేస్తున్న దృశ్యం

సంక్రాంతి పండు గను పురస్కరిం చుకుని మున్సిపల్ మహిళా పారిశుద్ధ్య కార్మికులకు మాల మహానాడు ఆధ్వ ర్యంలో గురువారం చీరలు పంపిణీ చేశారు. ఆ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు మొలక బాలరామాం జనేయులు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో తహాశీల్దార్ రమాదేవి, మున్సిపల్ చైర్పర్సన్ ఎన్.భవాని, వన్టౌన్ సిఐ బి.మనోహర్లు ముఖ్యఅతిథులుగా హాజరై దాదాపు 175 మందికి చీరలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా బాలరామాంజనేయులును అభినందించారు. ఈ కార్యక్రమంలో మాల మహానాడు రాష్ట్ర కార్యదర్శి ధనుంజయ, నాయకులు దశరథరామ్, మహాదేవ్, చాబాల రామాంజనేయులు, కెవిపిఎస్ నాయకులు జగ్గలి రమేష్, శంకర్నాయక్, తదితరులు పాల్గొన్నారు.

## గోరంట్లలో చంద్రబాబు, పవన్కళ్యాణ్ చిత్రపటాలకు పాలాభిషేకం చేసిన వడ్డెర్లు

-వడ్డే ఓబన్న జయంతిని సెలవు దినంగా ప్రకటించడంపై సంబరాలు

గోరంట్ల, జనవరి 9 ప్రభాతవార్త


పాలాభిషేకం చేస్తున్న వడ్డెర్లు

వడ్డెర్ల ఆరాధ్య దైవం వడ్డే ఓబన్న జయంతిని రాష్ట్ర ప్రభుత్వం అధికారి కంగా సెలవు దినంగా ప్రకటించడం అభినం దనీయమని గోరంట్ల మండల వడ్డెర్ల సంఘం నాయకులు రాష్ట్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలియ చేశారు. ఈ సందర్భంగా సంఘం నాయకులు అమర, సీనప్పల్లి రవిమోహన్, కృష్ణప్రసాద్, బూదలివాండ్లపల్లి బాలకృష్ణ, రంగయ్య, మేస్త్రీ వెంకటేశు, రామాంజి, నారాయణ, తదితరులు రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయానికి కృతజ్ఞతగా పట్టణంలోని బస్టాండ్ వద్ద వడ్డే ఓబన్న నూతన విగ్రహం నిర్మాణం స్థలంలో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్కళ్యాణ్ చిత్రపటాలకు పాలాభిషేకం చేసి సంబరాలు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో పలువురు పాల్గొన్నారు.

## జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ముగ్గుల పోటీలు

బెలుగుప్ప, జనవరి 9 ప్రభాతవార్త


బహుమతులు అందజేస్తున్న మండల విద్యాధికారి

బెలుగుప్ప మండల కేంద్రంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశా లలో సంక్రాంతి పోటీ లు నిర్వహించారు. ముఖ్య అతిథిగా మండ ల రెవెన్యూ అధికారి షర్మిల, మండల పరిషత్ అధికారి లక్ష్మి నారాయణ, మండల విద్యాధికారి మల్లారెడ్డి, హరికృష్ణల ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు నిర్వహిం చారు. ఈ పోటీలలో గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు. అందులో భాగంగా 9వ తరగతి విద్యార్థికి మొదటి బహుమతి మల్లారెడ్డి చేతులు మీదుగా అందజేశారు. అనంతరం ఈ పోటీలు నిర్వహించడం విద్యార్థిని విద్యార్థులు సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ ప్రధానోపాధ్యాయులు వెంకట ప్రసాద్, ఉపాధ్యాయ బృందం, రాజశేఖర్, కమిటీ చైర్మన్ రుద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

## శ్రీవారికి పట్టు వస్త్రాలు సమర్పణ

భగీరథ నవీన్ దంపతులు

హిందూపురం జనవరి 9 ప్రభాతవార్త


శ్రీవారికి పట్టు వస్త్రాలు సమర్పిస్తున్న భగీరథ నవీన్ దంపతులు

రేపటి రోజు శుక్రవారం వైకుంఠ ఏకాదశి ఉన్న సందర్భంగా హిందూపురం పరిసర ప్రాంతాల్లో ప్రసిద్ధి చెందిన శ్రీ పేట వెంకటరమణ స్వామి ఆలయంలో భగీరథ నవీన్, సంగీత దంపతులు శ్రీవారికి పట్టు వస్త్రాలను గురువారం సాయంత్రం సమర్పించారు. వైదిక సంప్రదాయ రీతిలో శ్రీదేవి, భూదేవి సమేత శ్రీవారికి పట్టు వస్త్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో దేవాదాయ శాఖ ఇఒ నరసింహామూర్తి, శంకర్, ఆకుల సూర్యనారాయణ, భారతి పాల్గొన్నారు.

## పరిగిలో గర్భిణీ స్త్రీలకు అన్న సంతర్పణ


అన్నదానం దృశ్యం

హిందూపురం జనవరి 9 ప్రభాతవార్త

మండల కేంద్రమైన పరిగిలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు ప్రతి శుక్రవారం గర్భిణీ స్త్రీలకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించే క్రమంలో వైద్య పరీక్షలు ఏర్పాటు చేశారు. 90 మంది గర్భిణీ స్త్రీలు వైద్య పరీక్షలకు హాజరుకాగా వారికి బిజెపి నాయకులు, దివ్య ఎడ్యుకేషనల్ అండ్ ఛారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ పరిగి వేణుగోపాలరావు భోజన వసతి కల్పించారు. ఈ సందర్భంగా వేణుగోపాలరావు మాట్లాడుతూ 2018 సంవత్సరం నుంచి ప్రతి శుక్రవారం భోజన సదుపాయం కల్పిస్తున్నామని, ఇంతవరకు 23 వేల మందికి ఈ సదుపాయం కల్పించే అవకాశం లభించడం చాలా సంతోషంగా ఉందన్నారు. కార్యక్రమంలో డాక్టర్లు, తదితరులు పాల్గొన్నారు.

## ఉరవకొండ ఆర్టిసి డిఎంగా హంపన్న

సన్మానించిన ఎన్ఎంయు నాయకులు

హిందూపురం టౌన్ జనవరి 9 ప్రభాతవార్త


సన్మానం చేస్తున్న ఆర్టీసీ ఉద్యోగులు

హిందూపురం ఏ వీ ఎన్ ఆర్టీ సీ డిపోలో అసిస్టెంట్ డిపో మేనేజర్ గా పనిచేస్తున్న హంప న్నకు ఉరవకొండ డిపో మేనేజర్ గా పదోన్నతి లభించిం ది. ఈ సందర్భంగా గురువారం స్థానిక డిపో ఆవరణలో ఆర్టీసీ నేషనల్ మజ్దూర్ యూనియ న్ నాయకులు, ఉద్యోగులు, కార్మికులు వీడ్కోలు కార్యక్రమంలో ఘనంగా అయన ను సత్కరించారు. కార్యక్రమంలో జోనల్ కార్యదర్శి చెన్నారెడ్డి రాజారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పథకాలపై సమీక్ష

-రాగిపంట విస్తీర్ణం పెంపుపై సూచనలు


కార్యక్రమంలో మాట్లాడుతున్న ఏడిఏ అల్తాఫ్అలీఖాన్

లేపాక్షి, జనవరి 9 ప్రభాతవార్త

మండల కేంద్రమైన లేపాక్షి వ్యవసాయ కార్యాలయంలో హిందూపురం డివిజన్ వ్యవసాయ సంయుక్త సంచాలకులు అల్తాఫ్అలీఖాన్ రైతుసేవా కేంద్రం సిబ్బందికి వ్యవసాయశాఖలో అమలవుతున్న ప్రభుత్వ పథకాలపై సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వంనఅమలు చేస్తున్న వ్యవసాయ పథకాలు రైతులకు అందే విధంగా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. అదేవిధంగా రాగిపంట విస్తీర్ణం పెంపుపై పలు సూచనలు అందించారు. రబీలో రాగిపంట ఈ పంటలో నమోదైన వారికి ప్రభుత్వం కొనుగోలు చేయడం జరుగుతుందన్నారు. క్వింటాలుకు 4290 రూపాయల మద్దతుధర వుంటుందన్నారు. అదేవిధంగా ఖరీఫ్ సీజన్లో కందులు పండించిన రైతులకు రాష్ట్ర ప్రభుత్వం 7500 రూపాయలు క్వింటాలుకు మద్దతు ధర ప్రకటించడం జరిగిందన్నారు. రైతు సేవా కేంద్రంలో కంది రైతులు వివరాలు నమోదు చేయాలని సూచించారు. అదేవిధంగా రబీ సీజన్లో జనవరి 15వతేదీ వరకు క్రాప్ ఇన్సూరెన్స్ వరి పంటకు గడువు పెంచడం జరిగిందన్నారు. వరి పంట సాగు చేసుకున్న రైతులు ఇన్సూరెన్స్ మొత్తం చెల్లించాలని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం రైతు గ్రూపులకు 80 శాతం సబ్సిడీతో డ్రోన్లను అందించడం జరుగుతుందని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఏడిఏ అల్తాఫ్అలీఖాన్ సూచించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయాధికారి శ్రీలత, ఏఇఒ పుష్పలత, రైతు సేవా కేంద్రం సిబ్బంది పాల్గొన్నారు.

## ట్రాఫిక్ నిబంధనలను తప్పనిసరిగా పాటించాలి

వాహన చోదకులు విధిగా హెల్మెట్, సీట్ బెల్టు ఉంచుకోవాలి


ప్రతిజ్ఞ చేస్తున్న దృశ్యం

కళ్యాణదుర్గం, జనవరి 9 ప్రభాతవార్త

పట్టణంలో ఆర్టీవో ఆర్డిటి జూనియర్ కళాశాల సంయుక్త ఆధ్వర్యంలో గురువారం రోడ్డు భద్రత వారోత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రాంగణము నుండి అంబేద్కర్ సర్కిల్ వరకు జూనియర్ కళాశాల విద్యార్థులు ర్యాలీ నిర్వహించి రోడ్డు భద్రతపై నినాదాలు చేశారు. అనంతరం అంబేద్కర్ సర్కిల్లో మానవహారం నిర్వహించి ట్రాఫిక్ నిబంధనలపై నినాదాలు చేశారు. ఈ సందర్భంగా ఆర్టీవో రమేష్ మాట్లాడుతూ వాహనాలు నడిపే సమయంలో ట్రాఫిక్ నిబంధనలను తప్పనిసరిగా పాటిం చాలని సూచించారు. ద్విచక్ర వాహనదారులు హెల్మెట్, కారులో ప్రయాణిం చేవారు సీటు బెల్టు పెట్టుకోవాలని సురక్షిత ప్రయాణం చేయాలని సూచించా రు. వేగము కంటే ప్రాణము ముఖ్యమని గ్రహించాలన్నారు. ట్రాఫిక్కు సిగ్నల్ పై అవగాహన ఉండాలన్నారు. అనంతరం ట్రాఫిక్ నియమ నిబంధనలపై విద్యార్థుల చేత ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో ఆర్డిటి చైర్మన్ తిప్పేస్వామి, ఆర్టిఓ రమేష్, జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ మల్లికార్జున, జయలక్ష్మి, అధ్యాపకు బృందం పాల్గొన్నారు.

04ATP09_04ATP09.qxd 09-01-2025 PM 11:02 Page 1



## ప్రభుత్వ ఉద్యోగుల సంఘం క్యాలెండర్ ను ఆవిష్కరించిన జాయింట్ కలెక్టర్



క్యాలెండర్లను ఆవిష్కరిస్తున్న జాయింట్ కలెక్టర్ అభిషేక్‌కుమార్

పుట్టపర్తి, జనవరి 9, ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో రూపొందించిన నూతన సంవత్సరం 2025 క్యాలెండర్ ను గురువారం ఉదయం కలెక్టరేట్ లోని తన చాంబర్ లో జిల్లా జాయింట్ కలెక్టర్ అభిషేక్ కుమార్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఉద్యోగులను ఉద్దేశించి జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ ఆయా ప్రభుత్వ శాఖ ల్లో పనిచేసే ఉద్యోగులు అంకితభావంతో సమర్థవంతంగా తమ తమ కర్తవ్య విధులను నిర్వర్తించాలని, ప్రభుత్వ లక్ష్యసాధనలో సత్ఫలితాలను సాధించే విధంగా కృషి చేయాలని జాయింట్ కలెక్టర్ సూచించారు. అలాగే జిల్లా అన్ని రంగాలలో అభివృద్ధి చెందేలా తమ వంతు సహకారాలు అందించాలన్నారు. ముఖ్యంగా అర్హత కలిగిన లబ్ధిదారులకు ప్రభుత్వ పథకాలను చేరవేయడంలో పారదర్శకంగా ప్రజలకు సేవలు అందించాలని ప్రభుత్వ యంత్రాంగంలో ఉద్యోగుల పాత్ర ఎనలేనిదని జాయింట్ కలెక్టర్ పేర్కొన్నారు. అంతకు ముందు ఉద్యోగ సంఘం నాయకులు జాయి ంట్ కలెక్టర్ ను కలిసి పుష్పగుచ్ఛాలను అందించి శుభాకా ంక్షలు తెలిపారు. ఈ కార్యక్ర మంలో జిల్లా అధ్యక్షులు భాస్కర్ రెడ్డి, తాలూకా అధ్యక్షులు లక్ష్మీనారాయణ రెడ్డి, సెక్రెటరీ బివి రమణ అసోసియేట్ ప్రెసిడెంట్ ఫక్రు ద్దీన్, చంద్ర నాయక్, వైస్ ప్రెసిడెంట్ నాగ సురేష్, మల్లికార్జున ,లక్ష్మయ్య, భాస్కర్ రెడ్డి, సురేందర్ రెడ్డి సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొనడం జరిగినది.

## అట్టహాసంగా కొనసాగుతున్న జె.సి క్రికెట్ టోర్నమెంట్

### - క్రీడాకారులను ఉత్తేజపరిచిన యువ ఎమ్మెల్యే జె.సి



మ్యాచ్‌ను తిలకిస్తున్న జె.సి ప్రభాకర్‌రెడ్డి

తాడిపత్రిటౌన్, జనవరి 9 ప్రభాతవార్త

జె.సి ఫ్యామిలీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న జె.సి క్రికెట్ టోర్నమెంట్ అట్టహాసంగా కొనసాగుతోంది. టోర్నమెంట్‌లో భాగంగా నాల్గవ రోజు 12 జట్లకు ఆరు మ్యాచ్‌లను నిర్వహించారు. టెర్నమెంట్ జరుగుతున్న తీరు క్రీడాకారుల ప్రతిభను మున్సిపల్‌చైర్మన్ జె.సి ప్రభాకర్‌రెడ్డి క్రీడామైదానంలో కూర్చుని మ్యాచ్‌ను తిలకించారు. ఈ సందర్భంగా జె.సి ప్రభాకర్‌రెడ్డి మాట్లాడుతూ మా ప్రాంతంలోని క్రీడాకారులను ప్రోత్సహించేందుకు యువ ఎమ్మెల్యే జె.సి అశ్మిత్‌రెడ్డి సొంత ఖర్చుతో టోర్నమెంట్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఎమ్మెల్యే జె.సి అశ్మిత్‌రెడ్డి క్రీడామైదానంలో మ్యాచ్ జరుగుతున్న తీరును కామెంట్రీ ద్వారా క్రీడాకారులను ఉత్తేజపరిచారు. గురువారం జరిగిన మ్యాచ్‌ల్లో మొదటి మ్యాచ్ విరాట్ లెవెన్ వర్సెస్ రఘు లెవెన్ మధ్య మ్యాచ్ జరుగగ రఘు లెవెన్ 4 ఓవర్లలో లక్ష్యాన్ని ఛేదించి 9 వికెట్ల తేడాతో గెలుపొందింది. రెండవ మ్యాచ్‌లో యోయో సెక్టర్స్ వర్సెస్ స్పాట్టాన్స్ జట్ల మధ్య మ్యాచ్ జరగగా యోయో సెక్టర్స్ జట్టు విజయం సాధించింది. మూడవ మ్యాచ్ మదీనా లెవెన్ వర్సెస్ సుధీర్ లెవెన్ జట్ల మధ్య జరగగా మదీనా లెవెన్ జట్టు విజయం సాధించింది. మధ్యాహ్నం మ్యాచ్‌లో చిన్నపొలమడ వర్సెస్ శ్రీరామకోటి పెద్దపప్పూరు జట్ల మధ్య జరగగా పడమల జట్టు విజయం సాధించింది. చీమలవాగుపల్లి సత్య యూత్ వర్సెస్ అండ్ ఫ్రెండ్స్ గన్నెవారిపల్లి కాలనీ మధ్య జరిగిన మ్యాచ్‌లో గన్నెవారిపల్లికాలనీ జట్టు విజయం సాధించినట్లు టోర్నమెంట్ ఆర్గనైజర్లు కౌన్సిలర్ విజయ్‌కుమార్, కందన్, సుధీర్‌లు తెలిపారు. టోర్నమెంట్ నిర్వహణపై జె.సి ప్రభాకర్‌రెడ్డి హర్షం వ్యక్తం చేశారు. క్రికెట్‌ను తిలకించిన వారిలో మున్సిపల్ కౌన్సిలర్లు, పలువురు ప్రజాప్రతినిధులు వున్నారు.

## శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవాలయంలో భద్రతా ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా ఎస్పీ



భద్రత ఏర్పాట్లు పరిశీలిస్తున్న ఎస్పీ

కదిరి, జనవరి 9 ప్రభాతవార్త

వైకుంఠ ఏకాదశి సందర్భంగా కదిరి లక్ష్మీనరసింహస్వామి ఉత్తర ద్వార దర్శించుకునేందుకు పెద్ద ఎత్తున భక్తులు తరలి రానున్నండతంతో అందుకు సంబంధించి భద్రత ఏర్పాట్లను గురువారం సాయంత్రం శ్రీసత్యసాయి జిల్లా ఎస్పీ వి.రత్న పర్యటించారు. గురువారం అర్ధరాత్రి నుంచి భక్తులకు వైకుంఠ ముఖద్వారం ద్వారా స్వామివారిని దర్శించుకోనున్నారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ వి.రత్న కదిరి పట్టణంలో జరుగుతున్న శ్రీలక్ష్మీనరసింహస్వామి దేవాలయంలోని ఉత్తర ద్వారా దర్శన కోసం ఏర్పాటు చేసిన క్యాలైన్లు, భద్రత ఏర్పాట్లను ఆలయ కమిటీ అధికారులు, పోలీసు అధికారులలతో కలసి పరిశీలించారు. అనంతరం డిఎస్‌పిలు శివన్నారాయణ స్వామి, విజయ్ కుమార్, సిఐలు ఎస్సైలు పోలీస్ సిబ్బందితో సమావేశమై, సమీక్షక్ష నిర్వహించారు. భద్రతాపరమైన ఎలాంటి ఆటంకాలు లేకుండా ఏర్పాట్లు పకడ్బందీ చేయాలని, అధికారులకు సూచించారు. గత అనుభవాలను పోలీస్ దృష్టిలో ఉంచుకొని అన్ని ఏర్పాట్లు చేయాలన్నారు. బందోబస్తు విధులను గురించి అధికారులకు ఎస్పీ దిశా నిర్దేశం చేశారు. ఈ వేడుకలకు పెద్ద ఎత్తున తెలుగు రాష్ట్రాల నుండే కాక కర్ణాటక, తమిళనాడు నుండి వేలాది మంది భక్తులు తరలిరానున్నారు. ట్రాఫిక్ అంతరాయాలకు ఏర్పడకుండా చూడాలన్నారు. సులభంగా స్వామి వారిని దర్శినం చేసుకుని, క్షేమంగా తిరిగి వెళ్లేలాగా తగిన భద్రతను కల్పించే బాధ్యత మనదేనన్నారు. ఉత్తర ద్వార దర్శనం సమయంలో తొక్కిసలాటలు జరగకుండా అన్ని భద్రతా చర్యలు తీసుకోవాలన్నారు. అదే సమయంలో విధుల్లో ఉన్న ఇతర శాఖల అధికారులతో కూడా సమన్వ యం చేసుకోవాల న్నారు. భక్తులు, యాత్రికులు పోలీసు వారి సూచనలను యధావిధిగా తప్పకుండా పాటించి, నిర్దేశిత పార్కింగ్ ఏరియాలో మాత్రమే తమ వాహనాలను పార్కింగ్ చేసి మరింత మెరు గైన సేవలను పొందాలని ఈ సందర్భంగా ఎస్పీ భక్తులకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్పీతోపాటు డిఎస్పీ లు శివన్నారాయణ స్వామి, విజయ్‌కుమార్, పట్టణ సి.నారాయణరెడ్డి, ఎస్‌బి సిఐ సుబ్రహ్మ ణ్యం రెడ్డి, ఎస్‌బిఎస్‌ఐ ప్రదీప్‌కుమార్, సిఐలు ఎస్‌ఐలు, సిబ్బంది పాల్గొన్నారు.

## కోడి పందెములు నిర్వహించినా, పాల్గొన్నా చర్యలు తప్పవు

### - జిల్లా కలెక్టర్ టి.ఎస్.చేతన్



పోస్టర్లను ఆవిష్కరిస్తున్న జిల్లా కలెక్టర్, అధికారులు

పుట్టపర్తి(కల్చరల్), జనవరి 09, ప్రభాతవార్త

కోడి పందెములు నిర్వహించడం కానీ, పందేలలో పాల్గొనుట కానీ చట్టరీత్యా నేరం అని, అటువంటి వారిపై చర్యలు తప్పవని జిల్లా జిల్లా కలెక్టర్ టి .ఎస్. చేతన్ హెచ్చరించారు.గురువారం జిల్లా కలెక్టరేట్ లో పశుసంవర్ధక శాఖ అధికారులతో కలిసి కోడి పందెములు నిర్వహించుట పాల్గొనుట చట్టరీత్యా నేరం అనే గోడపత్రికలను జిల్లా కలెక్టర్ ఆవిష్కరించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ కోడి పందెములు నిర్వహించుట పాల్గొనుట చట్టరీత్యా నేరం మని జీవ జంతు సంరక్షణ చట్టం సెక్షన్ 34/1960 మరియు సెక్షన్ 10/1974 ప్రకారం కోడి పందెములు నిర్వహించుట చట్టరీత్యా నేరం అన్నారు. అందులో పాల్గొన్న వారు గాని, ప్రోత్సహించిన వారు గాని ఏ స్థలములో నిర్వహిస్తారో వారికి కూడా వర్తిస్తుందన్నారు. కోడి పందెములు నిర్వహించినచో 144 సి ఆర్ పి సి ప్రకారం శిక్షార్హులని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా , పశుసంవర్ధక శాఖ అధికారి శుభ దాస్ తదితర అధికారులు పాల్గొన్నారు.

## అంబేద్కర్‌ను అవమానించిన కేంద్ర హోంమంత్రి అమిత్‌షాను బర్తరఫ్ చేయాలి

### - అనంతపురం నియోజకవర్గం కాంగ్రెస్ ఇన్‌చార్జ్ దాదాగాంధీ



నిరసన తెలుపుతున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు

అనంతపురం కలెక్టరేట్, జనవరి 9 ప్రభాతవార్త

భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్‌ను అవమానించిన కేంద్ర హోంమంత్రి అమిత్‌షాను బర్తరఫ్ చేయాలని అనంతపురం నియోజవర్గం కాంగ్రెస్ ఇన్‌చార్జ్ దాదాగాంధీ డిమాండ్ చేశారు. బహుముఖ ప్రజ్ఞాశాలి, ప్రపంచ మేధావి భారతరత్న డాక్టర్ బిఆర్ అంబేద్కర్ సారథ్యంలో భారత రాజ్యాంగం నిర్మించడం ఒక చరిత్ర అన్నారు. అటువంటి మహనీయున్ని భారత రాజ్యాంగాన్ని అవమానపరుస్తూ తక్కువ చేస్తూ అమిత్‌షా భారత పార్లమెంట్‌లో వ్యాఖ్యానించడం దురదృష్టకరమన్నారు. అమిత్‌షా భారత ప్రజలకు క్షమాపణ చెప్పాలన్నారు. కేంద్ర మంత్రివర్గం నుండి వైదొలగాలని, లేకపోతే అమిత్‌షాను ప్రధానమంత్రి మంత్రివర్గం నుండి బర్తరఫ్ చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం డాక్టర్ బిఆర్ అంబేద్కర్ పాదాల చెంతన విజ్ఞప్తి రూపంలో అందచేశారు. ఈ కార్యక్రమంలో గాజుల వాసుశర్మ, స్వలి కిషోర్, ప్రసాద్‌రెడ్డి, ఓబులేసు, నిశాంత్‌రెడ్డి, ఎంపి రాజు, భరత్, షఫీ, రాంబాబు, తదితరులు పాల్గొన్నారు.

## నీటి ఎద్దడి రాకుండా చూడండి

### - నీటి పారుదల అధికారులతో ఎమ్మెల్యే జె.సి అశ్మిత్‌రెడ్డి సమావేశం



నీటి పారుదల అధికారులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే జె.సి అశ్మిత్‌రెడ్డి

తాడిపత్రిటౌన్, జనవరి 9 ప్రభాతవార్త

రాబోయే వేసవికాలంలో తాడిపత్రి ప్రాంతంలో నీటి ఎద్దడి రాకుండా వుండేందుకు ఎమ్మెల్యే జె.సి అశ్మిత్‌రెడ్డి ముందస్తు చర్యలకు ప్రణాళిక రచించారు. ఇందులో భాగంగా గురువారం నీటిపారుదలశాఖ అధికారులతో కడప రోడ్డులోని గన్నెవారిపల్లి పంచాయతీ కార్యాలయంలో సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో నీటి ఎద్దడి రాకుండా వుండేందుకు తీసుకోవాల్సిన చర్యలపై అధికారులతో సుదీర్ఘ చర్చలు నిర్వహించారు. గతంలో జరిగిన పొరపాట్లు పునరావృతం కాకుండా చూడాలని, అవసరమైన చోట మరమ్మతులు చేయించాలని ఆయన అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఇఇఆర్‌డి వెంకటేశులు, సచివాలయం ఉద్యోగులు, గన్నెవారిపల్లి పంచాయతీ టిడిపి పార్టీ ఇన్‌చార్జ్ చింబిలి రమణ, చింబిలి ప్రసాద్, చింబిలి రవి, టిడిపి నాయకులు, బిజెపి నాయకులు, జనసేన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## సీఎం చిత్రపటానికి పాలాభిషేకం



చంద్రబాబు చిత్రపటానికి పాలాభిషేకం చేస్తున్న దృశ్యం

అనంతపురం కల్చరల్, జనవరి 9 ప్రభాతవార్త

మొట్టమొదటగా స్వాతంత్ర్య సమరయోధుడు, బ్రిటీష్ వారితో పోరాడి వీర మరణం పొందిన వడ్డే ఓబన్న జయంతిని ఈ నెల 11వ తేదిన నిర్వహించేందుకు కూటమి ప్రభుత్వం అధికారికంగా ప్రకటించడం పట్ల వడ్డెర సంఘం నాయకులు హర్షం వ్యక్తం చేశారు. గురువారం నగరంలోని వడ్డె సంఘం జిల్లా కార్యాలయంలో ఉమ్మడి జిల్లాల అధ్యక్షులు, టిఎన్‌టియుసి రాష్ట్రప్రధాన కార్యదర్శి వడ్డే కుంచపు వెంకటేషులు, సత్యసాయి జిల్లా అధ్యక్షులు కొల్లకుంట వడ్డే అంజినప్ప ఆధ్వర్యంలో సంఘం నాయకులు, ముఖ్యమంత్రి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. కార్యక్రమానికి వడ్డే కుంచపు వెంకటేషులు, వడ్డే అంజినప్పతోపాటు సత్యసాయి జిల్లా టిడిపి నాయకులు వడ్డే సిమెంట్ పోలన్న, ఉమ్మడి జిల్లా ప్రధాన కార్యదర్శి పరిగి హనుమయ్య, వడ్డెర్ల సంఘం ఉమ్మడి జిల్లా ఉపాధ్యక్షులు శ్రీనివాసులు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. స్వాతంత్ర్య సమర యోధుడు వడ్డే ఓబన్న జయంతిని అధికారికంగా జరపడానికి కృషి చేసిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, విద్యాశాఖ మంత్రి నారాలోకేష్, బిసి సంక్షేమ శాఖ మంత్రి సవితమ్మలకు ప్రతే ్యక కృజ్ఞతలు తెలియజేశారు. అలాగే ఈ నెల 11వ తేది జరగబోయే వడ్డే ఓబన్న జయంతికి రాష్ట్ర వ్యా ప్తంగా వడ్డెర కుల బంధు వులందరూ ఘనంగా జరు పుకోవాలని పిలుపునిచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం వడ్డెర్లకు గుర్తించి భవిష్యత్తులో ఎస్టీ జాబితాలో చేర్చడానికి కూడా కృషి చేస్తుందన్న ఆశాభావం ఉందన్నారు. కార్యక్రమంలో వడ్డె ర సంఘం నాయకులు లక్ష్మన్న, ఉంగరాల శీన, మంజునాథ్, ప్రసాద్, ఉదయ్‌శంకర్, సుధాక ర్, నాగేష్, నాగభూషణం, వెంకటం మణ, సుబ్బ రాయుడు, లాడ్జ్ ప్రసాద్, వెంకట్రాముడు, రామకృష్ణ, హనుమంతు, గంగరాజు, రాము, శంకర్ రామ్మోహన్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ..కూటమి ప్రభుత్వం ద్వారా రైతుల సంక్షేమం



రైతులతో అభిప్రాయ సేకరణలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే శ్రావణి

.గార్లదిన్నె, జనవరి 09ప్రభాత వార్త :

మండల కేంద్రంలోని రైతు సేవ కేంద్రంలో చీని ఆధారిత పరిశ్రమ ఏర్పాటుపై రైతులతో అభిప్రాయ సేకరణ కార్యక్రమానికి ఎమ్మెల్యే బండారు శ్రావణి ఐ.ఎఫ్.ఎస్ శేఖర్ బాబు లు హాజ రయ్యారు..గురువారం మండల కేంద్రంలో చీని ఆధారిత పరిశ్రమ ఏర్పాటు కొరకు రైతులతో అభిప్రాయ సేకరణ కార్యక్రమాన్ని నిర్వహిం చారు..ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రావణి మాట్లాడుతూ యువగలంలో మంత్రి నారా లోకేష్ ఇచ్చిన మాట ప్రకారంగానే ఈ చీని పరిశ్రమను ఏర్పాటు చేస్తున్నందుకు రైతులంతా హర్షం వ్యక్తం చేస్తున్నారని తెలిపారు..కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత వేగంగా అభివృద్ధి కార్యక్రమాలు జరుగుతున్నాయని ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ పేర్కొన్నారు.. ఈ కార్యక్రమంలో టీడీపీ, కూటమి మండల నాయకులు,రైతులు, పెద్దఎత్తున కార్యకర్తలు పాల్గొన్నారు..

## సాయి ట్రస్ట్ ఆధ్వర్యంలో ఒక లక్ష అరుణాచల శివ నామ లికిత జపం

అనంతపురం ఓల్డ్ టౌన్ జనవరి 9 ప్రభాతవా ర్తసాయి ట్రస్ట్ ఆధ్వర్యంలో లక్ష అరుణాచల శివ నామాలికిత జపాన్ని ప్రారంభిస్తున్నట్లు సాయి ట్రస్ట్ అధ్యక్షుడు విజయ్ సాయి ఒక ప్రకటనలో తెలిపారు.అరుణాచలం లో కుబేర లింగం వెనుక భాగం లో కుబేర నగర్ లోని అతి పురాతనమైన శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయ ప్రాంగణంలో అరుణాచల కోటి స్థుపాన్ని ఐ.ఐ.టి విశ్రాంత ప్రిన్సిపాల్ రామచంద్రయ్య ఆధ్వర్యంలో నిర్మించనున్న స్థుపానికి వివిధ ప్రాంతాల నుండి ఎంతో మంది అరునచాలేస్వరుని భక్తులు లికిత నామ జపాన్ని వ్రాసి పంపుతున్నారని అందులో భాజనగా సాయి ట్రస్ట్ ఆధ్వర్యంలో ఒక లక్ష లికిత నామ జపాన్ని అనంతపురం పట్టాన వాసులతో వ్రాయించి అరునచాలనికి అందచేసారు. ఈ ఉద్యమంలో పాల్గొన్న వారు,8712345520 నెంబర్ కు సంప్రదించి ఈ మహోత్తర కార్యక్రమంలో భాగస్వామ్యులు కావాలని ఆయన కోరారు.

## నేడు మండల ప్రజాపరిషత్ సాధారణ సర్వసభ్య సమావేశం

### ప్రజాసమస్యలు చర్చకు వచ్చేనా..?

పామిడి, జనవరి 09 ప్రభాతవార్త

మండల ప్రజాపరిషత్ కార్యాలయం నందు శుక్రవారం ఎంపీపీ భోగాతి మురళీమోహన్ అద్యక్షతన ఎంపీడీఓ తేజోష్ణ ఆద్వర్యంలో జరుగనున్న మండల సాధారణ సర్వసభ్య సమావేశంలో ప్రజాసమస్యలు చర్చకు వచ్చేనా.. అన్న అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. గ్రామీణ ప్రాంతాల్లో నెలకొన్న సమస్యలపై చర్చించి వాటి పరిష్కారానికి తీసుకోవాల్సిన చర్యలపై అమోదం తెలుపుతూ చేపట్టబోయే కార్యక్రమాలను వివిధ శాఖల అధికారులు తెలియజేయాల్సి వుంది.

వ్యవసాయం, విద్య, గృహనిర్మాణం, స్త్రీ శిశుసం ే క్షమం, రెవెన్యూ, హార్టికల్చర్, గ్రామీణ త్రాగునీటి సరఫరా పారిశుద్ద్యం, పశు పోషణ పశుసంవర్దకం, వైద్య ఆరోగ్యం, ఐకేపి, గ్రామీణ ఉపాధిహామి పక థం, ఇంజనీరింగ్, రోడ్డు రవాణ, చిన్ననీటి పారుదల, విధ్యుత్, రహదా రు లు భవనములు శాఖలకు సంబందించిన అధికారులు హాజరవుతున్నట్లు అది .కారవర్గాలు సమావేశం సర్క్యులర్ పేర్కొనగా ఆయాశాఖల అధికారులంతా తమ తమ శాఖల్లో జరుగుతున్న జరుగబోయే ప్రగతి నివేధికలను ముం దు గానే మండల ప్రజాపరిషత్ కార్యాలయం నందు అందించకపోగా ఏదో వచ్చా ం.. చెప్పాం.. వెళ్ళాం.. అన్నట్లుగా వ్యవహరిస్తుంటం సమావేశం కూడా మొక్కుబడిగా సాగిస్తున్నారన్నది జగమెరిగిన సత్యం. ప్రజాప్రతినిధులు అడిగిన ప్రశ్నలకు అధికారులు సరైన సమాదానాలు ఇవ్వకుండా మా శాఖలో ఇవి మాత్రమే జరుగుతున్నాయని చెబుతూ తమ సీట్లతో ఆశీనులవుతుండటం ద్వార గ్రామీణ ప్రాంతాల్లో వారు ఎలా విధులు నిర్వహిస్తున్నారు... అసలు గ్రామాలవైపు కన్నెత్తి చూస్తున్నారా.. లేక కార్యాలయాలకే పరిమితం అవుతున్నారా.. అన్న సందేహాలు తలెత్తుతుండగా సమావేశం చప్పగా సాగి పోతూ ప్రజాధనం వృధా అయిపోతుండగా అభివృద్ధి ఎక్కడ వేసిన గొంగలి అక్కడే అన్న చందంగా తయారై గ్రామీణాభివృద్ధి పేపర్లకే పరిమితం అవుతోం దన్నది పలువురి వాధన. గ్రామాల్లో ఎక్కడచూసినా డ్రైనేజీ అస్థవ్యస్థం, చెత్తదిబ్బలు దర్శనం ఇస్తుండటం, వీధిధీపాల సౌకర్యం అంతంత మాత్రంగానే ఉండటం, మౌళిక సధుపాయాలు కరువవ్వటం కారణంగా ప్రజలు అనేక ఇబ్బందులకు గురవుతున్నట్లు తెలుస్తోంది. సర్వసభ్య, సాధారణ సమావేశాలకు అధికారులంతా హాజరవుతున్నప్పటికీ ఆయాశాఖలకు సంబందించిన సమస్యలన్నీ కుప్పలు తెప్పలుగా పేరుకుపోయాయని వాటిని పరిష్కరించాల్సిన అధికారులంతా మండల కేంద్రానికే గ్రామాలవైపు కన్నెతి చూడకపోవటంతో మేమంతా సమస్యల వలయంలో చిక్కుకుని కొట్టుమిట్టాడుతున్నట్లు ప్రజలు వాపోతున్నారు. సర్వసభ్య, సాధారణ సమావేశాలు జరుగనున్న వారం రోజుల ముందు వివిధ శాఖల అధికారులు తమ తమ శాఖలకు సంబందించి ప్రగతి నివేదికలను అందజేస్తూ సమావేశాల్లో వాటిని వివరించాలన్న నిబందన ఉన్నప్పటికీ వారంతా షరా.. మామూలే.. అంటూ నివేదికలను అందించకుండానే హాజరవుతూ ఏమి చెబుతున్నారో వారికే అర్థం కాని విధంగా ఏదో చెప్పాం.. వెళ్ళా.. అన్నట్లుగా వ్యవహరిస్తుండటం ద్వార ప్రభుత్వ లక్ష్యం నీరుగారుతోందని పలువురు వాఖ్యానిస్తుండటం గమనార్హం. అధికారులంతో తమ తమ శాఖల్లో చేసిన చేపట్టబోయే ప్రగతిని వివరిస్తూనే ప్రజాసమస్యలతో పాటు వారికి అందించాల్సిన మౌళిక వసతులపై చర్చించి వాటి అమలుకు చర్యలు చేపట్టాల్సిన అవసరం ఎంతైనావుదని పలువురు కోరుతున్నారు.

## వైకుంఠ ఏకాదశి సందర్బంగా అన్నదానం

నార్పల,జనవరి 09 ప్రభాతవార్త

:నార్పల గ్రామంలో వైకుంఠ ఏకాదశి సందర్భంగా శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవస్థానంలో నార్పల గూడపరెడ్డి తిరుపాల్ రెడ్డి మరియు శ్రీనివాస రైస్ మిల్ వారి ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.ఈ శుభ సందర్భంగా మండల ప్రజలు,భక్తులు అందరూ ఈ కార్యక్రమంలో పాల్గొని ప్రసాదం స్వీకరించి వైకుంఠ ఏకాదశి పర్వదినాన ఆదేవదేవుని ఆశీస్సులు స్వీకరించి మండల ప్రజలు ఆయురారోగ్యములతో శుఖ సంతోషాలతో కొత్త సంవత్సరంలో పాడి పంటలతో అభివృద్ధి పొంది మమ్ములను ఆనందింప జేయవలయునని వారు కోరారు.శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవస్థానం,నార్పల మండల ప్రజలందరికి హృదయపూర్వక ఆహ్వానం.

## నిరసన కార్యక్రమంలో సొసైటీ ఉద్యోగులందరూ పాల్గొనాలి

అనంతపురం ఓల్డ్ టౌన్ జనవరి 9 ప్రభాతవా ర్తచాలాకాలంగా సమస్యల పరిష్కారం కోసం ఉద్యమిస్తున్న సొసైటీ ఉద్యోగులు నేడు ఎడిసిసి బ్యాంక్ ప్రధాన కార్యాలయం ముందు నిర్వహించే నిరసన కార్యక్రమంలో అనంతపురం ఉమ్మడి జిల్లాలోని సొసైటీలలో పనిచేస్తున్న ఉద్యోగులందరూ పాల్గొనాలని సొసైటీ ఉద్యోగుల సంఘం నాయకులు ఆంజనేయులు, హరిలు ఒక ప్రకటనలో కోరారు. సొసైటీ ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యల గురించి ఈ నిరసన కార్యక్రమంలో ఉన్నతాధికారులకు తెలియజేస్తామని ఈ సందర్భంగా వారు పేర్కొన్నారు

సమస్యల పరిష్కారం కోసం ఉద్యమాన్ని మరింత తీవ్రతరం చేసేందుకు నేడు ప్రణాళిక రూపొందిస్తామని కావున ఉద్యోగులందరూ తప్పనిసరిగా హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

## ప్రీమియం మద్యం స్టోర్ ఏర్పాటుకు స్పందన కరువు

అనంతపురం ఓల్డ్ టౌన్ జనవరి 9 ప్రభాతవార్తఅనంతపురం నగరంలో ప్రీమియం స్టోర్ ఏర్పాటు చేయడానికి ఎక్సైజ్ శాఖ దరఖాస్తులను ఆహ్వానించగా స్టోర్ ఏర్పాటు చేయడానికి ఆశావాహులు ఎవరు ముందుకు రాకపోవడంతో స్పందన కరువైంది. దీంతో చేసేదేమీ లేక రాష్ట్ర సయి ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు స్టోర్ ఏర్పాటుకు మరోసారి గడువు పొడిగించారు ఈసారి ఈనెల 18వ తేదీ వరకు దరఖాస్తు చేసుకోవటానికి అవకాశం కల్పిస్తున్నట్లు జిల్లా ఎక్సైజ్ శాఖ అధికారి రామ్మోహన్ రెడ్డి తెలిపారు